# అతిథి

**కాకాని కమల**

సాయంత్రం ఐదుగంటలు కావస్తోంది రామారావు నిప్పుకణికిలా మండిపడుతూ ఆఫీసునుంచి ఇంటికి వచ్చాడు

తలవంచుకుని విసురుగా వీధి గుమ్మం మెట్లు ఎక్కబోతుంటే తలుపుకి వున్న తాళం కప్ప తలకి కొట్టుకున్నంత పని అయ్యింది

దాంతో అతనికి కోపం తారాజువ్వలా పైకి లేచింది తామసంగా జేబులోంచి డూప్లికేట్ కీ తీసి తలుపుతెరిచి ఇంట్లోకి వచ్చాడు

భార్య నిర్లక్ష్యానికి అతని గుండె భగభగ మండుతూంది

సక్రమంగా చెప్పిన పని చెయ్యలేదు సరికదా భర్త - సంసారం పట్టకుండా షికార్లు తిరుగుతుందా? రానీ చెప్తాను దీనిమూలాన ఈ రోజు ఆఫీసులో తన పై అధికారుల ముందు ఎంత అవమానం జరిగింది ?

ఆవేదనతో తలపట్టుకుని మునివ్రేళ్ళతో కణతలు రుద్దుకుంటూ కుర్చీలో కూలబడ్డాడు అతనికి భార్య సీత మీద గొంతుదాకా కోపం నిండిపోయి వుంది

* * * * *

ఇక్కడికి వారం రోజులనుంచి ఆఫీసులో ఇనస్పెక్షన్ జరుగుతూంది ఒకప్పటి మిత్రుడే రామంపై అధికారి హోదాలో చెకింగ్‌కి వచ్చాడు ఆఫీసు పని ఒత్తిడిచేత ఆడిట్ ఆఫీసరుగా వచ్చిన స్నేహితుడు కృష్ణమూర్తిని ఇంటికి పిలిచి భోజనం పెట్టి మర్యాదచేసే అవకాశం చిక్కలేదు

అందుకే ఈ రోజు ఉదయం ఆఫీసుకి వెడుతూ భార్య సీతకి చిలక్కి చెప్పినట్టు చెప్పాడు

ఇదిగో సీతా! సరిగ్గా పన్నెండు గంటలకల్లా మా ఆఫీసు ప్యూన్ని పంపుతాను క్యారేజి సిద్ధంచేసి వుంచు కృష్ణమూర్తి కేవలం నా చిన్ననాటి ఫ్రెండేకాదు ఇప్పుడు నాపై అధికారి కూడాను తెల్సిందా? భోజనం చక్కగా రుచిగా శుచిగా వుండాలి నాలుగు ఐటమ్స్ చెయ్యి ఏవైనా రెండు స్పెషల్సు చెయ్యి మంచి గెడ్డ పెరుగు బజార్నుంచి తెప్పించు స్వీట్సు మర్చిపోకు అన్నట్టు మా కృష్ణమూర్తికి బొబ్బట్లు అంటే చాలా ఇష్టం బాగా నెయ్యివేసి అవి కాస్త ఎక్కువగానే పంపించు మర్చిపోకు సుమా అంటూ అంత హడావుడిలోనూ అన్ని వివరంగా చెప్పాడు

అలాగేనండి ఆ మాత్రం నాకు తెలియదూ? అంతగా మీరు ఇన్నిసార్లు నాకు చెప్పాలా? మీకు నచ్చే విధంగా మీకు సరిపోయేలా మన పెద్ద స్టీలు క్యారేజి నిండా సరి పంపిస్తాగా నోట్లో వేసుకుంటే కరిగిపోయ్యేలా పుల్లిపొరల్లా బొబ్బట్లు చేసి గిన్నె నిండా నెయ్యి కూడా వేసి పంపిస్తాగా సరేనా? మీరు నిశ్చింతంగా వుండండి అంది నవ్వుతూ భర్త చాదస్తాన్ని కాస్త ఎగతాళి చేస్తూ

రామం కూడా నవ్వాడు

అది కాదు సీతా! నువ్వు పంపవని కాదు కాని ఏమిటో నా తృప్తికోసం చెప్తున్నాను ఎంతైనా అతను నాపై అధికారి కదా? నా చిన్ననాటి స్నేహితునిగా ఇంటికి ఎలాగూ పిలవలేకపోయ్యాను కనీసం ఈ విధంగానైనా ఏర్పాటు చేస్తే మనిషి కాస్త తృప్తి పడతాడు అన్నాడు

ఈ ఏడాది యాన్యువల్ రిపోర్ట్సు బాగుంటే నెక్స్ట్ బ్యాచ్‌లో నయినా ప్రమోషన్ ఆశించవచ్చుని అతని ఆశ!

ఇంట్లో సరుకులు అన్ని వున్నాయని భార్య చెపుతున్నా వినకుండా ఎందుకైనా అవసరం వుంటుందని పాతిక రూపాయిలు కూడా చేతిఖర్చుకి వుంచమని ఇచ్చాడు

ఉదయం ఏదిగంటలకి ఆఫీసుకి వెడుతూ గేటుదాటి స్కూటర్ స్టార్ట్ చేశాక కూడా ఆ కాస్తలోనే మళ్ళీ భార్యకి అదే విషయం హెచ్చరించాడు

ఇదిగో సీతా! పన్నెండున్నరలోగా ప్యూన్ అప్పన్నని పంపిస్తాను క్యారేజి సిద్ధంగా వుంచు అప్పన్నకి మనిల్లు తెల్సుతే అని గేటు దగ్గర నిల్చున్న సీతకి ఆఖరిసారిగా మళ్ళీ ఒకసారి చెప్పి ఆఫీసుకి వెళ్ళిపొయ్యాడు

ఆఫీసుకి వెళ్ళగానే కృష్ణమూర్తి ఛాంబరు లోకి వెళ్ళి - ఈ రోజు మనిద్దరికి భోజనం మా ఇంటినుంచే వస్తుంది అని ఆనందంగా చెప్పేశాడు

తీరాచేసి పన్నెండు గంటలకి ఆఫీసు ప్యూన్ని పిలిచి - మా ఇంటికెళ్ళి భోజనం క్యారేజి తేరా అని పంపితే వాడు రెండు గంటల తరువాత ఒట్టి చేతులతో వుసూరు మంటూ తిరిగి వచ్చాడు అప్పన్నని చూస్తూనే హతాశుడయ్యాడు రామం అతని భృకుటి ముడి పడింది

ఏరా అప్పన్నా క్యారేజి ఏదిరా? అన్నాడు గద్దించినట్టు

అమ్మగారు ఇంట్లో లేరండి ఇంటికి తాళం వుంది రెండుగంటలు మీ అరుగు మీద కూర్చుని ఎదురు చూసి విసుగు పుట్టి వచ్చేశానండి. అమ్మగారు మ్యాట్నీ సినిమా కెళ్ళారని పక్కింటి వాళ్ళనడిగితే చెప్పారు.. అన్నాడు

ఆ మాటలు వింటూనే రామం హతాశు డయ్యాడు

అసలే పనిలో అలిసి బాగా ఆకలి మీద వున్నాడేమో కోపం నసాళానికి అంటింది

ప్రక్కనే సోఫాలో కూర్చున్న ఆఫీసరు కృష్ణమూర్తి ముఖం చూడలేక పోయ్యాడు

ఇదేమిటి? సీత ఇలా చేసింది? ఉదయం ఆమెకి ఎన్ని విధాల చెప్పాడు?అన్నిటికి సరే అని ఇప్పుడు ఇలా చేస్తుందా? అంత వంట తెమలకపోతే కాస్త ఆలస్యంగా పంపచ్చు గాని ఇట్లా ఇంటికి తాళం పెట్టి పోవటం ఏమిటి? అది తన పై ఆఫీసరు విషయంలో ఇలా చేస్తుందా?అయినా సినిమాకి అంత ముంచుకొని వచ్చిందా?ఇవతల పెద మనిషితో వ్యవహారం ?

రామం నెత్తురు విరిగిన ముఖంతో ప్యూన్‌కేసి చూశాడు నొసలు ముడిచి అనుమానంగా అడిగాడు

అప్పన్నా! అసలు నువ్వు మా ఇంటికే వెళ్ళావా? లేక పొరపాటున వేరే ఎవరిం

అమ్మమ్మా అంటూ ముక్కు మీద వేలేసు కున్నాడు అప్పన్న

అదేంటయ్యగారూ! మీ ఇల్లు నాకు తెలియక పోవడం ఏమిటి? ఆ కాంట్రాక్టరు రంగారావు గారింటి ఎక్కదేగా? గుమ్మానికి మీ పేరున్న బోరు కూడా వుంది అన్నాడు వివరాలు చెప్తూ

ఇంక రామం ఏం మాట్లాడలేకపొయ్యాడు అప్పటికే భోజనానికి చాలా ఆలస్యం అయ్యింది దెబ్బతిన్న అభిమానంతో ఆఫీసరు గారిని క్షమాపణలు చెప్పుకున్నాడు

ఆఫీసు జీపులో దగ్గర్లో వున్న ఇంటర్‌నేషనల్ రెస్టారెంట్‌కి తీసుకెళ్ళి మంచి ఖరీదయిన భోజనం పెట్టించాడు

ఇంటి నుంచి భోజనం తెప్పిస్తానని మెహర్బానీ చేసి తీరా హోటల్ కూడు తినిపించాల్సి వచ్చినందుకు రామం పడ ఆవేదన బాధ ఆ క్షణంలో కలిగిన అవమానం వర్ణనాతీతం

అతని ముఖం అంతా పాలిపోయినట్టు అయ్యింది

భార్య కనిపిస్తే గొంతు పిసికి చంపెయ్యాలన్నంత ఆవేశం వచ్చింది

అతడి మనోభావాలను అర్థం చేసుకున్నట్టుగా అన్నాడు కృష్ణమూర్తి -

ఫరవాలేదులే రామం ఆవిడకి ఏదైనా ఇబ్బంది వచ్చిందేమో అంటూ కృష్ణమూర్తి స్నేహ భావంతో అనునయపరిచినా రామం మనసు శాంతించలేదు

సీత ఎందుకిలా చేసింది? అంత వండి పెట్టడం ఇష్టంలేక పోతే ఆ విషయం ముందే చెప్పేస్తే సరిపొయ్యేది కదా? కాని ఇలా పెద్దమనిషి ముందు అదీ తన పై ఆఫీసరు ముందు తనని ఇంతగా అవమానం చేస్తుందా? అతిథి అభ్యాగతి అన్నారు పెద్దవాళ్ళు. ఇదేనా ఇల్లాలి ధర్మం?

ఆ తరువాత ఆఫీసులో వున్నాడన్న మాటేగాని అతని మనసు మనసులో లేదు. ఎప్పుడు ఇంటికి వెళ్ళి భార్య మీద విరుచుకుపడదామా అన్న ఆవేశంలో నే వున్నాడు

సాయంత్రం ఐదు గంటలు కాగానే ఆఫీసరు కృష్ణమూర్తికి పరివారానికి బస్సుస్టాండు దాకా వెళ్ళి సెండాఫ్ ఇచ్చి జరిగిన పొరపాటుకి మళ్ళీ ఒకసారి క్షమాపణలు చెప్పుకుని పూనకం వచ్చిన


వాడిలా ఆవేశంతో గణాచారిలా వూగుతూ ఇంటికి వచ్చాడు

తీరా చేసి ఇంటికి వచ్చేసరికి గుమ్మానికి పెద్ద తాళం కప్ప వెక్కిరించింది

దాంతో అగ్నికి ఆజ్యం తోడయినట్లు అతని హృదయం భగ్గుమంది

అసహనంగా ఎవరి కోసం ఎదురు చూస్తూ రెండు చేతుల మధ్య తల ఇరికించుకుని కుర్చీలో కూర్చున్నాడు

సరిగ్గా పది నిమిషాలు గడవక ముందే ఇంటి ముందు భార్య గొంతు వినిపించింది



మాట్నీ విడిచి చాలాసేపే అయినా బస్సు అందక సీత రావటం ఆలస్యం అయ్యింది

గుమ్మం ముందు రిక్షా దిగి పర్సు తెరిచి వాడికి డబ్బులిచ్చి సన్నగా కూని రాగం తీస్తూ మెట్లు ఎక్కి లోపలికి వచ్చింది సీత

చివ్వున కుర్చీలోంచి లేచి గుమ్మానికి బలంగా రెండు చేతులు అడ్డంపెట్టాడు రామం

కళ్ళు ఎర్రగా చేసి భార్య మొహంలోకి చూస్తూ ఎక్కడికి వెళ్ళావ్? అన్నాడు గద్దించినట్లు

ఉగ్రనరసింహ మూర్తిలా వున్న భర్త రూపాన్ని చూసి వులిక్కిపడింది సీత

ఆఫీసు నుంచి అంత పెంద్రాళే ఇంటికి వచ్చిన అతని రాకకి బిత్తరపోతూ ముందుకు పడబోతున్న అడుగుని అతి కష్టంతో వెనక్కి తీసింది

చెప్పు? ఎక్కడికి వెళ్ళావ్ గద్దించాడు

వేటగాడ్ని చూసిన లేడిలా బెదిరినట్లు అయ్యింది సీత

మ్యా మ్యాట్నీ సి సినిమాకెళ్ళానండి? అంది

అంతే!

మరుక్షణం రామం బలమైన చెయ్యి సీత చెంపని చెళ్ళు మనిపించింది

ఆ దెబ్బకి సీతకి కళ్ళు గిర్రున తిరిగినంత పని అయ్యింది

దబ్బున తూలి కింద పడబోయిందల్లా అతి కష్టంగా గోడ ఆసరాతో నిబాయించుకుంది

ఎందుకండి కొడతారు? ఇప్పుడేం కొంప మునిగిందని? రోషంతో అడిగింది

ఆ ఎదురు సవాల్‌కి రెచ్చిపోయిన రామం మరింత ఆవేశంతో సీత రెండో చెంప కూడా ఛెళ్ళు మనిపించాడు

ఎందుకో? ఉదయం నేను చెప్పింది ఏమిటి? నువ్వు చేసింది ఏమిటి? అంటూ మళ్ళీ అదే ఆవేశంతో విసురుగా ఆమె చెంపమీద చెయ్యి విసిరాడు

కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరుగుతుంటే సీత మండుతున్న చెక్కిలి అరచేత్తో రుద్దుకుంటూ నిర్ఘాంతపడినట్లు భర్తకేసి చూస్తూ నిల్చుండి పోయింది

రామం హేళనగా అన్నాడు

ఏం అర్థం కాలేదా? భోజనం క్యారేజి ఎందుకు పంపలేదూ అని అడుగుతున్నాను కిందటి నెల్లో నువ్వు ఏట్టు చీర కొనివ్వమని అడిగావు అప్పుడు నా దగ్గర అంత డబ్బులేదు ఏవో ఇబ్బందులు వున్నాయి అని కొనివ్వలేదు అప్పట్నుంచి నీకు నామీద కొంచం కోపంగా వుంది నీ కోరిక నేను తీర్చలేక పొయ్యాను నాది పొరపాటే మనిద్దరి మధ్యన ఏమైనా గొడవలు వుంటే ఇంటి దగ్గర సాధించాలి అంతేగాని అవతల పెద్ద మనిషి ముందు అదీ నా పై అధికారి ముందు నా పరువు తీస్తావా? భోజనం క్యారేజి పంపకుండా అమ్మలక్కలతో మ్యాట్నీ సినిమాకి పోతావా? అదే కోపంతో మళ్ళీ విసురుగా చెయ్యెత్తాడు

తన చెంపల్లో దెబ్బ ఎదకుండా ఆ చేతిని చపుకున అదుకుంది నత

భర్త చెప్తున్న విషయం మనసుకి నాటి అర్ధం అయ్యేసరికి నెత్తిమీద ఎడుగులు ఎడుతున్నట్లు అదిరి పడింది

విభ్రాంతిగా భర్త మొఖం లోకి చూస్తూ బిత్తరపోతూ అంది—

అదేంటండి అలా అంటారు? నేను వచ్చి చెడి వంటంతా చేసి నిండు క్యారేజి ఎంపించాను కదా?

అంతే!

రామంలో ఆవేశం చప్పున చల్లారి పోయింది విసురుగా ఏదో అనబోతున్న వాడల్లా ఆగిపోయి అయోమయంగా భార్య మొఖంలోకి చూశాడు

అతని భృకుటి ముడి ఎడింది

ఏమిటి? బో జనం క్యారేజి ఎంపించావా?

అవును

నిజంగానా?

నిజం అయినా అసలు నేను ఎంపనని ఎలా అనుకున్నారు? ఎప్పుడైనా అలా చేశానా?

? ఈసారి నిర్ఘాంతపడటం రామం వంతయ్యింది

మళ్లీ నతే అంది

ఈ రోజు ఉదయం ఎక్కింటి సావిత్రి సినిమాకి వెడదాం అంది ఆఫీసుకి భోజనం క్యారేజి ఎంపించాలి స్పెషల్స్ కూడా చెయ్యాలి బాగా వంటపని వుంది రానన్నాను

కాని సావిత్రి వూరుకో లేదు

వాళ్ళాయన వూళ్ళో లేడు క్యాంప్ వెళ్ళాడట అందుకని సినిమా టైమ్‌కి నీ వంట పని పూర్తి అయితే వెడదాం లేకపోతే లేదు అంది

తను కూడా వచ్చి నాకు వంటలో సాయం చేసింది

ఇద్దరం కల్సి చెయ్యటంతో వంట చాలా తొందరగా అయిపోయింది

పావు తక్కువ పన్నెండు ప్రాంతంలో మీ ఆఫీసు నుంచి మనిషి వచ్చాడు

అమ్మగారూ అంటూ వీధి తలుపు కొట్టాడు వెళ్ళి తలుపు తీశాను

నతమ్మగారు కావాలి అన్నాడు

నేనే! అన్నాను

రామారావ్ సాబ్ పంపించారు నా పేరు అప్పన్న ఆఫీసు ప్యూన్ని అయ్యగారు భోజనం క్యారేజి తెమ్మన్నారు అన్నాడు

సరే కూర్చో ఎది నిమిషాల్లో ఇస్తాను అని చెప్పి వాడ్ని వాకిట్లో అరుగుమీద కూర్చోమని చెప్పి లోపలికి వచ్చాను

నేను సావిత్రి కల్సి మీ ఇద దికి సరిపడా మన ఎర్ర స్టీలు క్యారేజి నిండా నింపి అరిటాకులు చిన్న క్యాన్‌లో ఎరుగు ఇచ్చి ఎంపంచాను

అప్పటికి టైము ఇంకా నిండా పన్నెండు కూడా కాలేదు పది నిమిషాలు తక్కువే వుంది

ఇంకేం? క్యారేజి పంపేపని అయిపోయింది కదా? మ్యాట్నీకి పోదాం రా ఈ రోజుతో ఆ సినిమా

# అతిధి

ఆఖరుట ఎల్లగా ఘా వారు క్యాంపు నుంచి వచ్చేస్తే వెళ్ళటం కుదరదు అని సావిత్రి బలవంతం చేసింది ఇన్‌స్ట్రక్షన్ హడావుడి మూలాన మీరు ఇంటికి వచ్చేసరికి ఎలాగూ ఆలస్యం అవుతుంది కదా అని ఎదినిమిషాల్లో తయారై తలుపు తాళం ఎట్టి సావిత్రి ఇంటికి వెళ్ళాము అట్నుంచి ఇద్దరం సినిమాకి వెళ్ళాం

నత కన్నీళ్ళ మధ్య మాటలు మింగుతూ జరిగింది వివరించింది

అంతా విన్న రామం హతాశుడయ్యాడు

అలాగా!? అన్నాడు దిగ్భ్రాంతిగా

* * * *

ఉదయం రామం ఆఫీసుకి వెడుతూ గేటుదాటి రోడు మీదకు వచ్చి స్కూటర్ స్టార్ట్ చేస్తూ భార్యతో అన్న మాటలు రోడ్డుమీద పోయే ఏ రౌడీనో దొంగో అథాటుగ విని వుంటాడు ఇంకేం? వాడు దరాగా వచ్చి చక్కగా అప్పన్న పేరుతో ఆ అవకాశాన్ని వినియోగించుకున్నాడు గోడకి చెవులుంటాయి అంటే ఇదేనేమో !

* * * *

నత రామం చాలా సేపు తర్జన భర్జనలు చేసుకొని చర్చించు కొన్న మీదట చివరికి ఆ నిర్ణయానికి వచ్చారు

నిజానికి ఇప్పుడు జరిగింది కూడా అంతే!

ఉదయం రామం స్కూటర్ గేటు దాటించి రోడు మీదకి తెచ్చి స్టార్ట్ చేస్తూ అంత హడావుడిలో నే గేటు వెయ్యటానికి వచ్చిన భార్యతో—

నతా! మధ్యాహ్నం సరిగా పన్నెండు గంటలకి మా ఆఫీసు ప్యూన్ అప్పన్నని ఎంపిస్తాను ఐటమ్స్




అన్నీ సరి జాగ్రత్తగా క్యారేజి అతని చేత ఇచ్చి ఎంపించు అని హెచ్చరించాడు

ప్రక్కనే గోడవారగా కూర్చుని బీడి తాగుతూ పిక్‌పాకెటింగ్ వృత్తిగా బ్రతుకుతున్న— రౌడీ గంగన్న అది విన్నాడు వీళ్ళ సంభాషణంతా విని తల వంచి ఓరగా గోడ ఎక్క నుంచి తొంగిచూశాడు

రామం స్కూటర్ స్టార్ట్ చేస్తూ నతా అంటూ గేటుదగ్గర నిల్చున్న ఆమెకి చెప్పడం ఆమె తలూగించటం— చూడు! మా ఆఫీసు ప్యూన్ పేరు అప్పన్న అని రామం హెచ్చరించటం అలాగే నండి అంత జ్ఞాపకం వుండదా ఏమిటి నాకూ అంతా మీ చాదస్తం అని నత చిరునవ్వులు చిందిస్తూ భర్తని సాగనంపటం అన్నీ చెవులారా విని కళ్ళారా చూసి గమనించాడు గంగన్న

అక్షణంలో నే వాడి మెదడులో మెరుపు మెరిసింది

ఇంకేం?

ఇంటికి వెళ్ళి నీటుగా ముస్తాబయి ఎదకొండున్నర కల్లా వచ్చి నతమ్మ గారూ! అంటూ తలుపు తట్టాడు ఎక్కనే గోడకి వున్న నేమ్ బోర్డులోకి చూస్తూ

నత నమ్మి అతని చేతికి నిండు భోజనం క్యారేజి ఇచ్చి ఎంపింది ఆమె వెంటనే సినిమాకి వెళ్ళకుండా వుంటే అసలు ప్యూన్ అప్పన్న వచ్చినపుడు ఈ మోసం తెల్సి వుండేది

కాని—

ఆమె తలుపుకి తాళం ఎట్టి సినిమాకి వెళ్ళటంతో సాయంత్రం భర్త వచ్చాక కాని జరిగిన మోసం తన పొరపాటు తెల్సి రాలేదు

ఈ రోజుల్లో ఇటువంటి మోసాలు తరచూ వింటూ కూడా అజాగ్రత్తగా వుండటం మనదే తప్పు నతా! చాలా పొరపాటు జరిగి పోయింది అన్నాడు పశ్చాత్తాప కంఠంతో రామం

రెండు స్పెషల్ స్వీట్లు నాలుగు రకాల వంట కాలతో షడ్రసోపేత మైన విందు భోజనం రెండు వందలు ఖరీదు చేసే పెద్ద స్టీలు క్యారేజి ఎరుగు కేన్ నత కళ్ళ ముందు గిర్రు గిర్రున తిరుగుతుంటే మొదలు నరికిన చెట్టులా వున్నచోటే నిలువునా కుప్ప కూలి పోయింది

నెల నెలా కష్టపడి పొదుపు చేసిన డబ్బు చీటీలు కట్టి ఎంతో మనసు పడి కొన్న స్టీలు క్యారేజి ఆమె కళ్ళముందు భరత నాట్య భంగిమలో గిరగిరా తిరగ సాగింది

అయ్యో భగవంతుడా? నేను ఇంత కష్టపడి వంటకాలు చేసింది ఆఫీసరు మెప్పు కోసం గానీ ఆ దొంగ వెధవ కోసమా? అంటూ రెండు చేతులతో తల పట్టుకుంది

రామం గబాల్న కుర్చీ లోంచి లేచి వీధి గడప లోకి వచ్చి రామారావ్— అకౌంటెంట్ అంటూ గోడకి తగిలించి వున్న ఎనామిల్ ప్లేటు నేమ్ బోర్డ్ తీసి లోపల పడేశాడు

జరిగిన పొరపాటు కృష్ణ కి తెలియ చెయ్యాలి అనుకుంటూ కాగితం కలం అందుకొని రైటింగ్ టేబిల్ ముందు కూర్చున్నాడు